



# పొరపాట్లకు తావివ్వొద్దు

**సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**ఎస్ఐఆర్ అమలులో స్పష్టమైన పురోగతి**

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య** 2

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 19 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనీయమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నాంపల్లిలోని మీడియా అకాడమి కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు.



## జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో

# పనిచేయాలి

**టీయూడబ్ల్యూజే రంగారెడ్డి మీడియా డైరీ ఆవిష్కరణ**



**మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనీయమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నాంపల్లిలోని మీడియా అకాడమి కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి అండగా యూనియన్ నిలబడటం మంచి పరిణామం అన్నారు.జిల్లాలో చనిపోయిన ..మిగతా 2లో

## పారిశ్రామిక ప్రగతి దిశగా

# నల్గొండ

**మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతా**

**రూ.1.30 కోట్లతో పార్క్ పనులు**

**మంత్రి కోమటిరెడ్డి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో ..మిగతా 2లో



## భూ భారతితో

# సమస్యలకు చెక్

**దరఖాస్తులను పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో :** భూభారతిలో భూ సంబంధిత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి కలెక్టరేట్ భవన సముదాయంలోని ఆయా విభాగాల్లో గల సెక్షన్ల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను ..మిగతా 2లో



## పకడ్బందీగా

# ఇంటర్ పరీక్షలు

**పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**లీకేజీలు, అక్రమాలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, మున్సిపల్, విద్యుత్, పంచాయతీ ..మిగతా 2లో

## భూ భారతితో సమస్యలకు చెక్

**మొదటి పేజీ తరువాయి...**

తహసిల్దార్ నుండి వచ్చిన ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, తిరస్కరించే ఫైళ్ళకు తగిన కారణాలు వివరంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చే వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, కారుణ్య నియామకాల క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నివేదికలు అందించాలని తెలిపారు. చెరువులు, కాలువలు, వివిధ అభివృద్ధి పనుల కొరకు సేకరించే భూములకు త్వరగా పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసులపై దృష్టి సారించాలని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలు, ఎయిర్ టెల్, బి ఎస్ ఏ ఎన్ ఎల్ టవర్ల నిర్మాణాలకు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూ కొలతల అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, పలు విభాగాల పర్యవేక్షకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రగతి దిశగా నల్గొండ

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని,పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని , శానిటేషన్ విషయమైఇక పై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్ష్టేషన్ల నిర్మాణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజలపై ఉక్కు పాదం మోపుతామని , పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణవాసులు సేద దీరేందుకు పార్కులు ఉపయోగపడతాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్,కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి ,కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



జర్నలిస్టుల జాబితా ఇవ్వాలని వారి కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తాం అన్నారు. అదేవిదంగా మృతి చెందిన జర్నలిస్ట్ ల భార్య లకు 5 సంవత్సరాల వరకు 3 వేల రూపాయల పెన్షన్ తో పాటు, 10 వ తరగతి లోపు చదివే పిల్లలకు ప్రతి నెల ఒక వేయి రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.విలేకరులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, అది కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించిన రంగారెడ్డి జిల్లా శాఖను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మీడియా అకాడమీ ద్వారా రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ కుడా ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే –ఐజేయూ మాత్రమే అని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో విద్య, వైద్య పరంగా యూనియన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. నూతన డైరీ ఆవిష్కరణ సందర్బంగా జిల్లా జర్నలిస్ట్ లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి 8 లక్షల సహాయం అందించటం జరిగిందన్నారు. జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర సమాచారంతో రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ 2026 ను రూపొందించటం జరిగిందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ సహకారంతో జిల్లా జర్నలిస్టు లకు రెండు రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సూచనల మేరకు జిల్లా జర్నలిస్టులకు పలు నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మిగతా నియోజకవర్గాల్లో కూడా పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్బంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ లను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, స్టాఫ్ రిపోర్టర్లు జంగయ్య, ఫణింద్ర, జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య,కార్యదర్శులు ఆంజనేయులు, సూర్యనారాయణ, రమేష్, జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, దామోదర్ రెడ్డి, ఎలాక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్, సీనియర్ రిపోర్టర్లు సుభాష్, శేఖర్, తిరుపతి రెడ్డి,శంకర్, రత్నం, యాసీన్, బస్వారాజ్, ఫరీద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావివ్వొద్దు

### సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### ఎస్ఐఆర్ అమలులో స్పష్టమైన పురోగతి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసి, స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో ప్రి?ఎస్.ఐ.ఆర్ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వారీగా పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనితీరులో వెనుకబడి ఉన్న ఆయా ఏఈఆర్ఓలను కారణాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 51.96 శాతం మాత్రమే ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, ప్రత్యేకంగా అర్బన్ సెగ్మెంట్లో పురోగతి తక్కువగా ఉన్నందున డోర్ టు డోర్ సందర్శనల ద్వారా ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి, పది రోజుల్లో కనీసం 85 శాతం పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఏఈఆర్ఓలు వారం రోజుల పాటు ప్రతిరోజూ మూడు ప్రాంతాల్లో ఆకస్మిక క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, రోజువారీ సమీక్ష చేయాలని స్పష్టం చేశారు. పనితీరు సంతృప్తికరంగా లేని బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ మ్యాపింగ్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా విలీనం అయిన ప్రాంతాలు, కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

రాజ్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 7,557 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 7,616 మంది కలిపి మొత్తం 15,173 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వివరించారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలో 34 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీసు ఎస్కార్ట్ మధ్య భద్రతతో తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేసి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, ప్రతి కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపించాలని తెలిపారు. ప్రశ్నపత్రాలు, ఆన్సర్ షీట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించాలని, సెల్ ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించవద్దని, క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే లోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిస్తూ, చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని, రాష్ట్రస్థాయి పరీక్షల పైనే ప్రభావం పడుతుందని విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, అవకతవకలకు తావు కల్పించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# పది పరీక్షలకి విద్యార్థులు సన్నద్ధం అవ్వాలి

### గణిత ఉపాధ్యాయుడిగా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం స్కూల్ లో మొత్తం విద్యార్థుల



సంఖ్య ఎంత ఉంది,అందులో 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. అన్ని సబ్జెక్ట్స్ సిలబస్ లు పూర్తి చేశారా రోజు సాయంత్రం స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయ. ఉదయాన్నే 5 గంటలకు పిల్లకి వేక్ అప్ కాల్ చేస్తున్నారా అని అడిగారు.అనంతరం 10 వ తరగతి విద్యార్థులకి గణితంలో ప్రశ్నలు వేసి అడిగారు. బోర్డు పై వాటికి సమాధానాలు చెప్పారు.పరీక్షల సమయం దగ్గర పడుతుంది ఇప్పటి నుండి సిద్ధం అవ్వాలి అని చెప్పారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు సంఖ్య పెంచాలి అని ఉపాధ్యాయులకి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుంది ఇప్పటి నుండే గ్రామంలో ప్రజలకి ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పై అవగాహన కల్పించాలి గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి మన ప్రభుత్వ బడిలో చదువుకునేల చూడాలి అని అన్నారు.

# అధికారులంటే ఇలానే ఉంటారా

### ప్రైవేటు వ్యక్తులకు విధులు అప్పగించడమేంటి

### ఇలాంటి విచిత్రాలు ఎక్కడైనా ఉంటాయా

### ఏ పని కోసం వెళితే బేరం చేయాల్సిందేనా

### సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనలు పాటిస్తే ఏమొస్తుంది. అధికమించి ప్రయత్నిస్తే జీతంతో పాటు కావలసినంత ధనం లభిస్తుంది. అంటూ ఓ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని బినామీల ద్వారా రెండు చేతుల సంపాదిస్తున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా అవసరాలు ఉంటే ప్రైవేటు వ్యక్తులే కృషి చేస్తున్నారు. సంతకాలకు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగిస్తున్నారు. ఈ వ్యవహారం ఎక్కడో జరుగుతున్నది కాదు, హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని బహిరంగ వ్యవహారమే ఇది. ఆ కార్యాలయానికి చెందిన ఏ అవసరాలు ఉన్నా ప్రజలు నేరుగా ప్రైవేటు వ్యక్తులనే కలుస్తున్నారు. ఒకవేళ వారిని కాదని ప్రభుత్వ ఉద్యోగులను కలిశారంటే ఇక అంతే సంగతులు.



ప్రైవేటు వ్యక్తులకు తెలియకుండా ప్రభుత్వ ఉద్యోగులను కలిసే ప్రయత్నం చేస్తే ఇక ఆ పని అంత సులువుగా అయ్యేది కాదు. దాదాపు 6 నెలల నుంచి సంవత్సరం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉండాలి. కొంతమందిపై అలాంటి ప్రభావం చూపెట్టిన కారణంగా మరెవరు అలాంటి ధైర్య సాహసాలు చేయడం లేదు. నేరుగా కార్యాలయ ఆవరణంలో వారితో మంతనాలు జరిపి, పనికి తగ్గ ప్రతిఫలాన్ని ఆశించడం, ప్రజల్ని పీడించి వసూలు చేసిన సొమ్మును ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులు సాయంత్రం పంచుకొని ఎవరి దారిన వారు వెళ్ళిపోతున్నారు. ప్రతిరోజు ఒక్కొక్కరు లక్ష రూపాయల లాభం లేనిదే ఇంటికి వెళ్లారు అనే ప్రచారం కార్యాలయ సమీపంలో వినిపి స్తుంది. ప్రతిరోజు అంత లాభాలు ఇంత సులువుగా వస్తాయా? అనే అనుమానానికి తావు లేదు. ఎందుకంటే హసన్ పర్తి మండల పరిధిలో ఎక్కడా లేని వనరులు ఉన్నాయి. ఎక్కువ శాతం గ్రానైట్ క్వారీలు, నిరంతరం మట్టి తవ్వకాలు జరుగుతూ ఉంటాయి. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ వ్యవహారాలు, ఫ్యామిలీ సర్టిఫికెట్స్, కులం ఆదాయం సర్టిఫికెట్లు తరచుగా ఇలాంటి అవసరాలు ఉంటాయి. అదనంగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం, ఇతరుల భూమిని కలుపుకోవడం, పట్టాదారు పాసుపుస్తకంలో తక్కువ పడిందంటూ పైరవీలు చేయడం. ఇలాంటి కారణాలవల్ల బ్యార సారాలకు కొదవ లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితి మరి ఎక్కడైనా జరుగుతుందో లేదో తెలియదు కానీ, చాలాకాలంగా ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేస్తే, కేవలం ప్రభుత్వం ఇస్తున్న వేతనం మాత్రమే దక్కుతుంది. ప్రైవేటు వ్యక్తుల ద్వారా ప్రజా అవసరాలను అదునుగా తీసుకుంటే 2 చేతుల సంపాదన వర్తిస్తుందని ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఇలాంటి అక్రమాలకు తెర లేపారు. అందుకు నిదర్శనంగా డిప్యూటీ తహసీల్దార్ హోదాలో ఉన్న అధికారి ప్రక్కనే మరో కుర్చీ వేసుకుని ప్రైవేట్ వ్యక్తి హుందాగా కూర్చుంటారు. అంతేకాకుండా అధికారికంగా డిప్యూటీ తాసిల్దార్ చేయాల్సిన విధులను చాకచక్యంగా తానే నిర్వర్తిస్తుంటారు. రెవెన్యూ కార్యాలయానికి చెందిన ఫైల్స్ ఉన్నతాధికారులకు ప్రైవేటు వ్యక్తులే తీసుకువెళ్లి తమ కార్యాలయాల్లో సమర్పిస్తుంటారు. ఇలాంటి వ్యవహారంపై ఎప్పుడు ఎక్కడ ఎవరు ప్రశ్నించిన దాఖలాలు కనిపించలేదు. అవసరం ఉన్న వారిని చూసి ఇలా బినామీలను పెట్టుకుని నిలువు దోపిడీ చేస్తూ, అడ్డగోలుగా సంపాదిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## వ్యాయామ పరికరాల ప్రారంభోత్సవం



**వరంగల్,అక్షిత బ్యూరో:** దేశాయిపేట లోని చందాకాంతయ్య స్మారక మైదాన ప్రాంగణంలో మహిళల వ్యాయామానికి కార్పొరేషన్ ద్వారా స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి ప్రత్యేక జిమ్ ఏర్పాటు చేయించినారు.

ఈ పరికరాలను కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు నిత్యజీవితంలో వ్యాయామం తప్పకుండా అవసరమైనటువంటి సందర్భంలో వారికి ప్రత్యేక వ్యాయామం చేయడం కోసం సుమారు 6 లక్షల ఖర్చుతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశామన్నారు. దీనికి మట్టి లెవెలింగ్ కోసం సహకరించినటువంటి ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతం సారంగపాని మాట్లాడుతూ మైదానంలో సాయంత్రం వేళలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో స్థానిక కార్పొరేటర్ చర్య తీసుకొని పోలీస్ వారి దృష్టికి తీసుకోవాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వాకర్ అసోసియేషన్ సభ్యులు చీర్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న ఆశీస్సులతో కునూరు సాయి కుమార్ విజయం

### మొక్కిన మొక్కు తీర్చుకున్న కునూరి మహేష్ గౌడ్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం భక్తిరసంతో కళకళలాడింది. డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా కూనూరు సాయికుమార్ గౌడ్ గెలిస్తే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి ప్రత్యేక సేవలు నిర్వహిస్తానని మొక్కుకున్న కునూరి మహేష్ గౌడ్ తన మాట నిలబెట్టుకున్నారు.ఎన్నికల్లో సాయికుమార్ గౌడ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి మహేష్ గౌడ్ ఘనంగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సేవలను నిర్వహించారు. శివరాత్రి వేళ ఆలయం వద్ద భక్తుల రద్దీ ఉధృతంగా కనిపించింది. మంత్రోచ్చారణల నడుమ జరిగిన సేవలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత గంభీరంగా మలిచాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ, “మల్లన్న స్వామి కోరిన కోరికలు తీర్చే దైవం. స్వామివారి కృపా కటాక్షాలతోనే ఈ విజయాన్ని సాధించగలిగాం. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం” అని స్పష్టం చేశారు.

## లక్ష్మీపురం వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 1,50,000 వేల విరాళం

**ఓడిన గెలిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వాంకుడోతు ఇందు రమేష్ నాయక్**



కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ పట్టణం లక్ష్మీపురం కాలనీ రెండవ వార్డులో బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి వాంకుడుతో ఇందు రమేష్ నాయక్ ఇటీవల జరిగిన కౌన్సిల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచిన ఓడిన దేవాలయానికి విరాళంగా 1,50,000 అందజేస్తానని హామీ ఇచ్చిన మాట నిలబెట్టుకొని వార్డు ప్రజల మధ్యలో నగదు ఎమౌంటును అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు లక్షలు విరాళాలు ఇచ్చే స్తోమత లేకున్నా ప్రజలకు సేవ చేసే మంచి గుణంతో బిజెపి పార్టీ నుండి పోటీ చేశానని వారు తెలిపారు ఎన్నికలు వస్తాయి పోతాయి కానీ నిరంతరం వార్డులోనే ఉంటూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు

## వైస్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన దేవరపల్లి మల్లేశ్వరి రెడ్డికి అభినందనల వెల్లువ

**వైస్ చైర్ పర్సన్‌ను సన్మానించేదుకు కోదాడ పట్టణ వాసులు, అభిమానులు నాయకులు పార్టీకార్యకర్తలతో కోలా**

**హలంగా మల్లేశ్వరి నివాసం**

**అందరి అభిమానానికి రుణపడి ఉంటా... మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి రెడ్డి**



కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన దేవరపల్లి మల్లేశ్వరి రెడ్డి ని తాజా కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు అభిమానులు, పలు సంఘాల నాయకులు , బంధువులు మిత్రులు అభినందించేందుకు ఆమె నివాసానికి భారీగా తరలివస్తున్నారు. శాలువాలు పూలదండలు బొకేలతో ఘనంగా సన్మానించారు.పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులతో దేవరపల్లి మల్లేశ్వరి నివాసం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ పట్టణ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు ఎమ్మెల్యే పద్మావతి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతోనే వైస్ చైర్ పర్సన్ పదవి పొందామని కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు కాగా దేవరపల్లి మల్లేశ్వరి వైస్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేయడం పట్ల పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మంగమణి ,ప్రగతి పద్మ నాగేశ్వరరావు, గ్యాస్ లక్ష్మారెడ్డి ,బొబ్బ కోటిరెడ్డి, కందుల కోటేశ్వరరావు, చైతన్య నాయక్, చందా నిర్మల, పిడతల శ్రీనివాస్, పలువురు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్**

**ఫిబ్రవరి 25 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం**




వరంగల్, అక్షిత బ్యూరో: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వ హణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై బుధవారం అదనపు కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 26 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం . జనరల్ 5210, ఒకేషనల్ 793 మొత్తం 6003 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5356, ఒకేషనల్ 807 మంది మొత్తం 6163 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.



విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సవేశంలో జిల్లా రెవెన్యూ అధికారు విజయ లక్ష్మీ , జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి శ్రీధర్ సుమన్,వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ విశ్వసనీయత జీవిత బీమా

**చిన్న ప్రీమియం పెద్ద ఆర్థిక రక్షణ**

**బోనస్‌తో కూడిన లంప్ సమ్ సేవింగ్స్ రక్షణ ఒకే పథకంలో**

**యువత ఉద్యోగులు వ్యాపారులకు ప్రత్యేకంగా అనుకూలమైన పథకాలు**

**మనీ బ్యాక్ జీవితకాల పిల్లల భవిష్యత్తు భద్రత పాలసీలు అందుబాటులో**

**దీర్ఘకాలిక సేవింగ్స్ కు తమ మార్గం పోస్టల్ బీమా**

**దంపతుల సంయుక్త పాలసీలకు పోస్టల్ ఇన్సూరెన్స్**

**నాగారం సబ్ పోస్టుమాస్టర్ టి. సుధాకర్**



నాగారం అక్షిత న్యూస్ : ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరంగా భద్రంగా ఉండాలంటే, ముందుచూపుతో తీసుకునే నిర్ణయాలు ఎంతో కీలకమని నాగారం సబ్ పోస్ట్ ఆఫీస్ సబ్ మాస్టర్ టి. సుధాకర్ తెలిపారు. అనుకోని పరిస్థితులు ఎప్పుడు ఎదురవుతాయో తెలియని ఈ కాలంలో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ముందుగానే భీమా రక్షణ తీసుకోవడం ప్రతి కుటుంబ పెద్ద బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ప్రజలకు నమ్మకమైన, పారదర్శకమైన, భద్రమైన జీవిత బీమా సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విశ్లేషణాత్మకంగా మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది పూర్తిగా ప్రభుత్వ ఆధారిత జీవా భీమా పథకం, ప్రైవేట్ సంస్థల లాభాపేక్ష లేకుండా, ప్రజల భవిష్యత్తు భద్రతనే లక్ష్యంగా చేసుకొని రూపొందించబడిన ఈ పథకంలో తక్కువ ప్రీమియంతో అధిక ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. పాలసీదారుడు క్రమం తప్పకుండా చిన్న మొత్తంలో ప్రీమియం చెల్లిస్తే, అనుకోని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అలాగే పాలసీ కాలపరిమితి పూర్తయ్యే సరికి బోనస్ తో కూడిన లంప్ సమ్ మొత్తం పొందవచ్చు అని తెలిపారు, ఇది కేవలం బీమా రక్షణ మాత్రమే కాదు, దీర్ఘకాలిక సేవింగ్స్ సాధన కూడా అని అన్నారు. భీమా అనేది మరణించిన వ్యక్తి కోసం కాదు, జీవించి ఉన్న కుటుంబం కోసం అనే భావాన్ని గుర్తు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నం ప్రతి మనిషిపై ఉండాలని అన్నారు. జీవితంలో ఎలాంటి ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, ఆర్థిక సంక్షోపాలు ఎదురైన కుటుంబం నిలదుక్కుకునేలా ముందస్తు రక్షణ ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, చిన్న వ్యాపారస్తులు, స్వయం ఉపాధి దారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ హామీతో సంపూర్ణ భద్రత, తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్, స్పష్టమైన మరియు పారదర్శక నిబంధనలు, దీర్ఘకాలిక సేవింగ్స్ తో పోస్ట్ ఆఫీస్ ల ద్వారా ఈ సేవలు అందిస్తున్నామని తెలిపారు. అందుబాటులో ఉన్న ముఖ్య పథకాలలో జీవితకాల రక్షణ పథకాలు, సేవింగ్స్ మరియు ఇన్సూరెన్స్ కలిపిన పథకాలు, కాలానుగుణంగా డబ్బు తిరిగి అందించే మనీ బ్యాక్ పథకాలు, దంపతుల సంయుక్త పాలసీలు, పిల్లల భవిష్యత్తు విద్య మరియు భద్రత కోసం ప్రత్యేక పథకాలు ఉన్నాయని అన్నారు. ప్రతి కుటుంబ అవసరానికి తగ్గట్టుగా వేరువేరు ఎంపికలు ఉండటం ఈ పథకానికి ప్రత్యేకత అని తెలిపారు. ఈరోజు చిన్న పెట్టుబడి, రేపు మీ కుటుంబానికి పెద్ద భద్రత అని ఆలస్యం చేయకుండా సరైన నిర్ణయం తీసుకోండి అని తెలిపారు. ఈరోజునుండే నాగారం సబ్ పోస్ట్ ఆఫీసును సంప్రదించి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేరండి అంటూ సబ్ పోస్ట్ మాస్టర్ టి. సుధాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మరి నీ వివరాల కొరకు నాగారం సబ్ పోస్ట్ ఆఫీసును సంప్రదించవలసిందిగా కోరనైనది అని తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# భూసేకరణ వేగవంతం చేసి పూర్తి పునరావాసం కల్పించాలి

**ప్రాజెక్టుల్లో ముంపు గురవుతున్న నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో అధికారులు కీలకంగా వ్యవహరించాలి**

**ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: జిల్లాలో కొనసాగుతున్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలకు న్యాయమైన పరిహారం, సమగ్ర పునరావాస ప్యాకేజీలు అందించడంతో పాటు భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.

బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ పురోగతి, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల స్థితి, ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,???. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మర్లపాడు మరియు కేశవతాండ గ్రామాల ప్రజల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి పరిహారం అందించాలన్నారు.

అలాగే ఆర్ అండ్ ఆర్ కాలనీలలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి ప్రాథమిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్వాసితుల జీవనోపాధి దెబ్బతినకుండా వారికి ఉపాధి అవకాశాలు, పునరుద్ధరణ చర్యలు కల్పించాలన్నారు.

పరిహారం చెల్లింపులు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం పురోగతిని సమీక్షిస్తూ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రభావిత కుటుంబాల సంక్షేమం ప్రభుత్వానికి ప్రాధాన్యమని, వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, నిధులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు.

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.

భూసేకరణ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ హైవే శాఖ,సాగునీటి ప్రాజెక్టుల అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును అంధకారంగా మార్చొద్దు..

**సెయింట్ పాల్ హై స్కూల్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన**




ఆర్మూర్,అక్షిత ప్రతినిధి: విద్యార్థుల భవిష్యత్తును అంధకారంగా మార్చొద్దని కోరుతూ సెయింట్ పాల్ హై స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ప్రైవేట్ బ్యాంకు లోన్ రికవరీ పేరిట పాఠశాల భవనాన్ని జప్తు చేస్తున్నారన్న సమాచారంతో తల్లిదండ్రులు పెద్ద ఎత్తున స్కూల్ వద్దకు చేరుకున్నారు.

పాఠశాల యాజమాన్యం?ప్రైవేట్ బ్యాంకు మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలు కోర్టులో పరిష్కరించుకోవాలని, పరీక్షల సమయం సమీపిస్తున్న వేళ విద్యార్థుల జోలికి రావద్దని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పేదలకు అండగా నిలుస్తున్న సెయింట్ పాల్ స్కూల్‌కు తాళం వేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. స్కూల్ ప్రాంగణంలోకి పోలీసులు రావడంతో విద్యార్థులు, హాస్టల్ పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.




ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఎనొక్ పాల్ మాట్లాడుతూ? "విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వం" అని స్పష్టం చేశారు.

క్రెడిట్ స్కోర్ ఆధారంగా అవసరంలేని మొత్తాన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ద్వారా లోన్ ఇచ్చారని, వాయిదాల వారీగా చెల్లింపులు జరుగుతున్నప్పటికీ ప్రైవేట్ బ్యాంకు ఫ్లోటింగ్ రేటు వడ్డీ పేరిట అదనపు డబ్బులు వసూలు చేసిందని ఎనొక్ పాల్ ఆరోపించారు. వివరాలు కోరితే పొంతనలేని సమాధానాలు ఇచ్చి ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు.

ఈ వ్యవహారాన్ని చట్టపరంగా ఎదుర్కొనేందుకు రుణ రికవరీ ట్రిబ్యునల్ (డిఆర్‌టి)లో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. డిఆర్‌టి కోర్టు ప్రైవేట్ బ్యాంకు మార్చి 12లోపు హాజరుకావాలని నోటీసులు జారీ చేసిందని, వాటిని బ్యాంకు బేఖాతరు చేస్తూ తప్పుడు ఆధారాలతో స్కూల్‌ను సీజ్ చేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ముందస్తు సమాచారం లేకుండా, 15 రోజుల నోటీసులు ఇవ్వకుండానే పాఠశాల కార్యాలయానికి తాళం వేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ భానోదయ, పాఠశాల కుటుంబ సభ్యులు సేసిలియా ఎనొక్, కేథరిన్ పాల్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

**నివాళులర్పించి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్**





రామన్నపేట అక్షిత ప్రతినిధి: రామన్నపేట మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డి మారయ్య అనారోగ్యంతో తుదిశ్వాశ విడిచారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైదా రవీందర్ ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి పార్టీ ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసర జానారెడ్డి, తుర్కపల్లి సర్పంచ్ పిచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, జే వెంకన్న, ప్రశాంత్, జానయ్య, సూరయ్య, యాదగిరి, శంకర్, వెంకటాచారి, సాలయ్య, నర్సింహ, కృష్ణయ్య, కుమార్ తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు.

## మృతి చెందిన తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎం.నరేందర్ కుటుంబానికి తోటి ఉద్యోగులు ఆసరాగా నిలిచారు. మేడ్చల్ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎం.నరేందర్ మృతిచెందడంతో నరేందర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెసుకుని మేడ్చల్ డిపోకి చెందిన ఆర్టీసీ ఉద్యోగులు వారికి తోచిన సహాయం అందజేశారు. బుధవారం డిప్యూటీ ఆర్ఎం చౌహాన్ సమక్షంలో నరేందర్ కుటుంబానికి ఒక లక్ష 70 వేల 416 రూపాయలు అందజేశారు. మనతో పాటు విధులు నిర్వహించి మృతి చెందిన మన తోటి ఉద్యోగి కుటుంబం ఆపదలో ఉంటే ఆదుకునేందుకు వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులను పలువురు అభినందిస్తున్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట అక్షిత ప్రతినిధి: అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మిత్రులు సరైన నిర్వచనాన్ని అందించారు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గురుకు శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రామన్నపేట ప్రభుత్వ పాఠశాల 2006-07 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.22,000 సేకరించిన నగదును బుధవారం మృతుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు

**జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన సాంస్కృతి జ్ఞాన పరీక్షలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఆసిఫాబాద్ పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికేట్ సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు నల్గొండ సత్యనారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయులు, కల్లూరి సతీష్ కుమార్ సహార మేనేజర్ మరియు అనార్థం శ్రీనివాస్ గారు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి నిర్మాణానికి సిమెంట్ అందజేసిన బిజెపి నాయకుడు ఎండి ఆరీఫ్



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోషమని కృష్ణయ్య ఇంటి నిర్మాణానికి సిమెంటు అందజేసిన బిజెపి నాయకుడు ఎండి ఆరీఫ్. ఈ సందర్భంగా పోషమోని కృష్ణయ్య మాట్లాడుతు నా ఇంటి నిర్మాణానికి సిమెంట్ బ్యాగులు అందజేసిన ఎండి ఆరీఫ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి మహమ్మద్ కుద్బుధిన్ పాల్గొన్నారు

## మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అట్టేపల్లి రామప్రభు..

**ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న ఏ.ఆర్.పి టీమ్, ఆటో యూనియన్ సభ్యులు..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ బాలాజీ నగర్ నివాసి ఆటో డ్రైవర్ షేక్ ముజాహిద్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఖర్చుల నిమిత్తం స్థానిక నేత అట్టేపల్లి రామప్రభు 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు తో పాటు శేర్లింగంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్,11000 రూపాయలు అందజేసినారు.రాజశేఖర్, బాబు గౌడ్, రవి, ఫిరోజ్, హనీఫ్, వాహిద్, సత్యనారాయణ, దేవ్ రాజు, వెంకటస్వామి, ఏ ఆర్ పి, ఆటో డ్రైవర్స్ బృందం తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్ట సమయంలో ఆదుకున్న అట్టే పల్లి రామప్రభు కి ముజాహిద్ తండ్రి,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య శిబిరాలతో

# పేదలకు మేలు

**ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో ప్రజా సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలో గల స్టార్ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్- కరీంనగర్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలను చేసుకోవాలని, అవసరమైన వారికి ప్రతిమ మెడికల్ సైన్సెస్ వారు కరీంనగర్ లో శాస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 2 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందని తెలిపారు.ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ వారు కెరమెరి మండలంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ శిబిరం నిర్వహణ కోసం కెరమెరి మండల సమాఖ్య ముందుకు రావడం



అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, స్థానిక సర్పంచ్ లు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, మండల సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కబంధహస్తాల నుంచి విముక్తి

**సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** కాగజ్ నగర్ మున్సిపాలిటీకి బిఆర్ఎస్ కబంధ హస్తాల నుండి విముక్తి కల్పించామని సిర్పూర్ మేలు పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం జరిగిన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నిక సందర్భంగా ఒకే విషయంపై తాను దృష్టి పెట్టినట్లు తెలిపారు. కేవలం బిఆర్ఎస్ కబంధహస్తాల నుండి కాగజ్ నగర్ మున్సిపాలిటీని విడిపించడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థికి తాను ఓటు వేయడం జరిగిందని స్పష్టం చేశారు. తాను అడ్డుగోడలా నిలబడకపోతే బిఆర్ఎస్ చేతికి కాగజ్ నగర్ మున్సిపాలిటీ వెళ్లేదని, గతంలో జరిగిన అరాచకాలు కబ్జాలు మళ్లీ మళ్లీ పునరావృతం అయ్యేవి అని తెలిపారు. కేవలం ఇదే లక్ష్యంతో తాను పనిచేసినట్లు తెలిపారు. పార్టీని గాని, వ్యక్తిని గాని , మతాన్ని గాని తాను చూడలేదని, చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి మరియు వైస్ చైర్మన్ గా బిజెపి అభ్యర్థి గెలవడంతో బిఆర్ఎస్ కు పూర్తిగా మున్సిపాలిటీలో అవకాశం లేకుండా చేశామని తెలిపారు.ఎన్ని కుట్రలు కుటంత్రాలు పన్నినా , తాయిలాలిచ్చినా వాటిని జయించి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అరాచకం లేకుండా చేశామన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హిందూ మహిళను చైర్మన్ చేస్తామని హామీ ఇచ్చామని, కానీ బిజెపికి వచ్చిన ఐదు సీట్లతో అది సాధ్యం కాలేదని తెలిపారు. గత ఎన్నికల్లో 22 సీట్లు వచ్చిన బీఆర్ఎస్ కు ఈసారి 11 సీట్లకే పరిమితం చేసి ప్రజలు తిరస్కరించారన్నారు.మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వైస్ చైర్మన్ విషయంలో పార్టీని చూడలేదని చెప్పారని, తాను అదే ఒరవడిలో భాగంగా చైర్మన్ అభ్యర్థి విషయంలో పార్టీని చూడలేదని అన్నారు. బాజాప్త తాను చెయ్యి ఎత్తి ఓటు వేసిన విషయాన్ని ప్రజలందరూ గమనించారని, లోపాయికారి ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం తనకు ఏమాత్రం లేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పొత్తుతో ఎన్నో మున్సిపాలిటీలను చేజిక్కించుకున్నారని అలాగే బిఆర్ఎస్ ఎంఐఎం పొత్తుతో కూడా చాలా మున్సిపాలిటీలను గెలిచారని తెలిపారు. ఎంఐఎం మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నికైన డా.అనిత తనపై చేసిన ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని హరీష్ తెలిపారు. హిందువులపై సవతి తల్లి ప్రేమ ఒలక బోస్తున్న కోనేరు కోనప్ప గతంలో ఎన్నడూ హిందువులకు అవకాశం ఇవ్వలేదని, ఇప్పుడు ఓడిపోయే పరిస్థితుల్లో ఒక హిందూ మహిళను చైర్మన్ గా ప్రోజెక్టు చేసి వారిని కూడా మోసం చేశారని ఆరోపించారు. ప్రజలకు తానేంటో తెలుసని, కోనప్ప లాగా డబుల్ గేమ్ నాటకాలు ఆడాల్సిన అవసరం లేదని, అభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని తెలిపారు. కేవలం అంశాల వారీగా తాను మద్దతు తెలిపానని, తాను పక్కకు తొలిగితే టిఆర్ఎస్ అరాచకాలతో కాగజ్ నగర్ పట్టణం మళ్లీ అల్లకల్లోలం అవుతుందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ కు మద్దతు కోసంముందుకు వెళ్లామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు విశ్వేశ్వరరావు,గజ్జల లావణ్య – లక్ష్మణ్,మిట్టపల్లి కమల, మాజీ కౌన్సిలర్లు సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్కశ్యామ్, దెబ్బటి శ్రీనివాస్ (బాలాజీనగర్ ), కొండ్ర మనోహర్ గౌడ్, ఎలములే మల్లన్న, నాయకులు చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయా, గొల్లపల్లి వీరభద్ర చారి, చిప్పకుర్తి శ్రీనివాస్, ఒడ్డేటి నాని, రాచర్ల మహేష్ యాదవ్, దొంగ్రే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్‌లో శిఖండి రాజకీయాలు మానుకోవాలి



**సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజు, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్**

**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజు, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గజ్వేల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న విలేకరుల సమావేశంలో ఒంటేరు ప్రతాప్ రెడ్డి. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పైన తప్పుడు ఆరోపణలను ఖండించారు, బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే ప్రతాప్ రెడ్డిని రోడ్డు మీద కూడా తిరుగనియమని హెచ్చరిస్తున్నాం ఎంపీగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై తిరుగుతా ఉంటే తూప్రాన్ మున్సిపాలిటీలో గెలిచిన ముగ్గురు బిజెపి కౌన్సిలర్లను ఒక్కొక్కరిని కోటి రూపాయల చొప్పున అమ్ముకున్నారు అని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు మీ వర్గానికి చెందిన అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ కాలేదని అక్కస్సుతో మాట్లాడుతున్నావ్, నువ్వు కూడా మీ వర్గానికి చెందిన అభ్యర్థిని చైర్మన్ చేయాలని ఎంపీ దగ్గర కాలభైరానికి నువ్వెందుకు పోయావు, అది మొదలు చెప్పు అని ఎద్దేవా చేశారు.నీ రాజకీయం ఎక్కడి నుంచి మొదలైంది ఎక్కడికొచ్చి అగినవ్ నువ్వు గత ఎన్నికల్లో టిడిపి నుండి కాంగ్రెస్ లో చేరావు అప్పుడు ఎన్ని డబ్బులకు కాంగ్రెస్ పార్టీలో చేరావు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసినప్పుడు హరీష్ రావు కేసీఆర్ ను ఓడగొట్టమని అర్ధరాత్రి ఫోన్ చేసి ఎన్ని డబ్బులు అయినా ఇస్తాను అన్నాడని అమ్మతోడు వేసుకున్నావ్ దాని గురించి ముందు కోట మైసమ్మ కాడ చర్చ పెట్టాల్సిన అవసరం ఉంది, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఈరోజు ఒక రాజకీయ నాయకుడిలగా కాకుండా ఒక వ్యాపారవేత్తగా అమ్మబడును కొనబడును అనే సంస్కృతి నీది, మళ్ళీ కేటీఆర్ దగ్గరకి వెళ్లి టిఆర్ఎస్ పార్టీలో ఎన్ని డబ్బులు తీసుకుని హరీష్ రావు మీద ఆరోపణలు చేసావ్ నీది నోర తాటి మట్టనా నువ్వు ఎప్పుడు ఏది మాట్లాడితే అది సరైనది అని అనుకోవడం తప్పు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు నువ్వు ఏదైతే లేనిపోని ఆరోపణలు చేసి కోట మైసమ్మ గుడిలో ప్రమాణం చేస్తున్నావో అదే గుడిలోకి తడి బట్టల పైన పోదాం ఎంపీ కి ఎవరు మూడు కోట్ల రూపాయలు ఇచ్చారో ఆధారాలతో రా లేకపోతే రాబోవు రోజుల్లో గజ్వేల్ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారు నీ బ్రోకర్ వేషాలు మా దగ్గర నడవవు ఏదైతే మున్సిపల్ ఎలక్షన్లో ఫామ్ హౌస్ నుండి డబ్బు సంచులు తెచ్చి అరకొరగా అభ్యర్థులకు ఇచ్చి మిగతా డబ్బులు లూటి చేసిన సంగతి అందరికీ తెలిసిందే, ఒకప్పుడు నీ ఆస్తులు విలువెంత ఇప్పుడు నీ ఆస్తులు విలువ ఎంత కోట మైసమ్మ గుడి దగ్గర తడి బట్టల పైన గుడిలోకి పోదాం సరైన ఆధారాలతో ఎప్పుడు వస్తావో చెప్పు మేము వస్తాం అని అన్నారు దొంగ వెంచర్లు వేస్తూ అమాయక ప్రజలను మోసం చేసిన నువ్వు నీతులు వల్లించదు ప్రతాప్ రెడ్డి ఇప్పటికైనా శిఖండి రాజకీయాలు మానుకొని వెంటనే ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ 04 వార్డ్ బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీనివాస్, అసెంబ్లీ కో-కన్వీనర్ ఎల్కంటి సురేష్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, బిజెపి నాయకులు పబ్బ శ్రీనివాస్, శ్రీరామ్ కృష్ణ, పుల్ల రాజు, గడియారం రాజేశ్వరి చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందాల్సిన కేంద్ర ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ అడ్డుకుటుంది

**బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముక్త యోజన పథకం కింద ఇవ్వ వలసిన మీటర్స్ లను, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ మీటర్స్ ఇవ్వాలని డీఈ కి మేడ్చల్ బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేయాలని కోరారు. విద్యుత్తు డివిజనల్ ఏరియా పరిధిలోని సోలార్ పవర్ ప్లాంట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వినియోగులకు విద్యుత్తు టూ వే మీటర్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాది నుండి విద్యుత్ మీటర్ లు ఇవ్వలేని దుస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సౌజన్యం తో సబ్సిడీ ద్వారా ఇచ్చే సోలార్ పవర్ ప్లాంట్ ను రాష్ట్రం



టూ వే మీటర్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేక పోతే బిజెపి పార్టీ గా ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, జాకట ప్రేమ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఎం.డి. వాజిద్ విజయం పట్ల హర్షం ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందిన సోదరులు ఎం.డి. వాజిద్ ను హఫీజ్‌పేటలో కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపిన రవీందర్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం.డి. వాజిద్ విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం అవుతుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాము అని ఆయన విజయం ప్రజా సేవకు శ్రీకారం కావాలని, ప్రతి అడుగు ప్రజల మన్నన లు పొందాలని ఆశిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అక్రిడిటేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

**స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జిఓఎంఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు.

వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆన్లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## హఫీజ్ పేట్ డివిజన్ లో ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు, విద్యార్థులకి పరీక్షా సామాగ్రి పంపిణీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ 72వ జన్మదిన పురస్కరించుకొని నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హఫీజ్ పెట్ డివిజన్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రానున్న రోజుల్లో ఫైనల్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడేలా స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ , స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే సాయంత్రం హఫీజ్‌పేట డివిజన్ ప్రజయ్ సిటీలో కేసీఆర్ 72వ జన్మదినం పురస్కరించుకొని కాలనీ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ సంపత్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట డివిజన్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. కాలనీవాసులకు స్నాక్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, శేఖర్ గౌడ్, జమీర్ , సలీం, సంతోష్ , శ్రీనివాస్, మహారాజ్, రాజు, నదీమ్, విజయ్, మసూద్, వికాస్ ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్‌ను పరామర్శించిన సర్పంచ్

**కోడేరు తమ మిత్రుని ఓదార్చిన కోడేరు గ్రామ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి**



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి : కొల్లాపూర్ తాలూకా కోడేరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు గుట్ట ఉస్మాన్ మాతృమూర్తి భానుబి ఉదయం ఆకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కోడేరు గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి తమ మిత్రుడు గుట్ట ఉస్మాన్ ధైర్యం చెప్పి హత్తుకున్నారు. అంతేకాకుండా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అంతిమ ఖర్చులకు తమ వంతు ఆర్థిక సహాయం గ్రామ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్ మాసన్న, వార్డు మెంబర్ ఆదిశరథ్, మిద్దె రామకృష్ణ, సోప్పరి సత్యనారాయణ, సోప్పరి శ్రీను, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం బాబు, మాజీ సర్పంచ్ కోంటి బంగారయ్య, గ్రామ నాయకులు ప్రజలు మైనార్టీ సంఘం యువకులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ ప్రమాణ స్వీకార అడ్డంకి రాజ్యాంగ విరుద్ధం

**సిపిఐ నేతలు**



మందమర్రి రూరల్, అక్షిత న్యూస్: క్యాతనపల్లి మున్సిపల్ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాదుని సుదర్శన్, మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ తీవ్రంగా విమర్శించారు.బుధవారం మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 22 వార్డులకు గాను బిఆర్ఎస్?సిపిఐ పొత్తు 14 స్థానాల్లో విజయం సాధించి పూర్తి మెజారిటీ పొందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ 7 స్థానాలు, ఒక స్వతంత్ర అభ్యర్థి గెలిచినా, మెజారిటీ ఉన్న తమను పీఠం దక్కనీయకుండా మంత్రి వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.అధికార యంత్రాంగం పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేయడం అధికార దుర్వినియోగమని దుర్గారాజ్ ధ్వజమెత్తారు. బంద్ పిలుపు నేపథ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తుంటే, సిపిఐ, బిఆర్ఎస్ నాయకులను గృహ నిర్బంధం చేయడం సరికాదన్నారు.ప్రమాణ స్వీకార హాల్ ద్వారాలను మూసివేసి, మీడియాను అనుమతించకుండా మహిళా సభ్యులను వేధింపులకు గురిచేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో స్థానిక సిపిఐ నాయకులు ఆంటోని దినేష్, ఉప్పులేటి తిరుపతి, గున్నాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులుండొద్దు

**భగీరథ ప్లాంట్ ను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి జూపల్లి**



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి : కొల్లాపూర్ లో రానున్న వేసవిలో కొల్లాపూర్ పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మున్సిపల్ పాలకమండలితో కలిసి సింగోటం



నుంచి వస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ క్రమంలో 18 చోట్ల ఉన్న లీకేజీలను మంత్రి స్వయంగా గుర్తించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. సింగోటం రత్నగిరి గుట్టపై ఉన్న భగీరథ ట్యాంక్ ను పరిశీలించిన మంత్రి పట్టణానికి లైన్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి, వైస్ చైర్మన్ రహీం పాషా, కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ వితరణ



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 13 వార్డు లో గల ప్రాథమిక పాఠశాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ ను అందజేయజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, ఉపాధ్యాయులు ఉపేందర్, నాగమ్మ, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్, గిలకత్తుల వెంకన్న గౌడ్, మండల నాయకులు గంట లక్ష్మణ్, గంట సాల్మన్, గంట సంపత్, ఉదయ్ నరేందర్, వరుణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి..

**బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్..**



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: హైందవ స్వరాజ్య స్థాపకుడు, పరాక్రమశాలి మహావీరుడుఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం అని ,వీరత్వం, ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడిని స్మరించుకుంటూ నేడు నిర్వహించబడుతున్న ఈ జయంతి వేడుకల సందర్భంగా మియాపూర్ న్యూ కాలనీ నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు కుటుంబ సభ్యులు, స్నేహితులతో సహా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నాయకుడు పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు!

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి కోసం పనిచేయడమే కారణం**

**విలేకరుల సమావేశంలో వెల్లడించిన పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం.జార్జ్**



సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి: సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం.జార్జ్ బుధవారం మీడియాకు వివరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు వ్యతిరేకంగా పనిచేసిన కారణంగా పొన్న శంకర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, పార్టీ సీనియర్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలే కారణం, గతంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పొన్న శంకర్ రెడ్డి వ్యతిరేకంగా పని చేశారు. అప్పుడే సస్పెండ్ చేసినప్పటికీ, అధిష్ఠానం దగ్గరకు వెళ్లి క్షమాపణలు కోరారు. దీంతో సస్పెన్షన్ ఎత్తి వేశారు. కానీ ఆయన అన్నకొడుకు12వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ టికెట్ పై పోటీ చేసిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా శంకర్? రెడ్డి పని చేశారు. పోతిరెడ్డిపల్లిలోని మూడు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే దిశగా పనిచేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నుంచి పొన్న శంకర్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నామని సంగారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఏం.జార్జ్ స్పష్టం చేశారు.